# అర్ధరహితమైన వివాదం

తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి స్వల్ప వ్యవధిలోనే మరోసారి వివాదంలో చిక్కుకున్నారు. ఈసారి ఆ రాష్ట్ర అసెంబ్లీ అందుకు వేదికైంది. అసెంబ్లీ సమావేశాల ప్రారంభంలో సభనుద్దేశించి గవర్నర్ ప్రసంగించారు. సభా సంప్రదాయానికి అనుగుణంగా రాష్ట్ర కేబినెట్ ఆమోదించిన ప్రసంగ పాఠాన్ని ఆయన చదవాల్సివుండగా అందులోని కొన్ని వాక్యాలనూ, పదాలనూ ఆయన విడిచి పెట్టారు. పైగా కొన్నింటిని సొంతంగా చేర్చారు. దాంతో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. గవర్నర్ తీరును నిరసిస్తూ ముఖ్యమంత్రి తీర్మానాలు ప్రవేశపెట్టడం, సభ వాటిని ఆమోదించటం అయి పోయింది. ఆ దశలో రవి అర్ధంతరంగా సభ నుంచి నిష్క్రమించారు.

తమిళనాట ద్రవిడ ఉద్యమ ప్రభావం ఇప్పటికీ ఎంత బలంగా ఉన్నదో అందరికీ తెలుసు. కేరళ క్యాడర్ ఐపీఎస్ మాజీ అధికారి అయిన రవికి దీనిపై పూర్తి అవగాహన ఉంటుందనటంలో సందేహం లేదు. మరి 'ద్రవిడ మోడల్ ప్రభుత్వం' ప్రస్తావన, పెరియార్ రామస్వామి, అన్నాదురై వంటి తమిళ దిగ్గజాలతోపాటు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ప్రస్తావన సైతం రవికి ఎందుకు రుచించలేదో అనూహ్యం. ఒక పౌరుడిగా ఈ దిగ్గజాలపైనా, మొత్తంగా ద్రవిడ ఉద్యమంపైనా రవికి సొంతా భిప్రాయాలేవో ఉండివుండొచ్చు. అంతమాత్రాన తనకిచ్చిన ప్రసంగపాఠంలో ఆ ప్రస్తావనలను మినహాయించటం హర్షించదగ్గదికాదు.

అసలు తమిళనాడు అనటంపైనే ఆయనకు అభ్యంతరం ఉన్నట్టుంది. ఈమధ్య రాజ్‌భవన్‌లో జరిగిన ఒక కార్యక్రమం సందర్భంగా ఆయన 'తమిళనాడు'కు బదులు 'తమిళగం' అని అన్నారు. ఆ వెంటనే దానిపై పెద్ద వివాదం రాజుకుంది. 'నాడు' అంటే సార్వభౌమాధికారం ఉండే ఒక రాజ్యంగా ధ్వనిస్తూ వేర్పాటువాద భావన కలగజేస్తున్నదని రవి అభిప్రాయంగా కనబడుతోంది. తమిళ సాహితీవేత్తల వివరణ ప్రకారం 'నాడు' అంటే 'గడ్డ', 'ప్రాంతం' అనే తప్ప వేరే అర్థం లేదు. అసలు తమిళనాడు అనే పేరు రాజ్యాంగానికి అనుగుణ మైనదైనప్పుడు దానిపై పట్టింపులకు పోవటం సరైంది కాదు. అదింకా సద్దుమణగక మునుపే తాజా వివాదం తలెత్తింది.

మన ఫెడరల్ వ్యవస్థలో గవర్నర్ల పాత్రపై వివాదాలు చెలరేగడం ఇది మొదటిసారి కాదు... చివరిసారి కూడా కాకపోవచ్చు. నిజానికి అలాంటి సందర్భాల్లో తప్ప గవర్నర్ల వ్యవస్థపైనా, దాని అవసరంపైనా ఎవరూ ప్రశ్నలు లేవనెత్తడం లేదు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచీ ఇప్పటివరకూ ఎన్నో వ్యవస్థలపై చర్చలు సాగాయి. కొన్నింటి రూపురేఖలు కూడా మారాయి. కానీ సుప్రీంకోర్టు, కొన్ని హైకోర్టులూ తమముందుకొచ్చే కేసుల విచారణ సందర్భంగా చేసిన వ్యాఖ్యలు, నిర్దేశించిన మార్గదర్శకాల పర్యవసానంగా ఏదోమేరకు మారింది తప్ప మొత్తంగా గవర్నర్ల వ్యవస్థ మునుపటి కాలంలో ఉన్నట్టే మిగిలిపోయింది. అందుకే సమస్యలు తప్పడం లేదు.

అత్యంత ప్రజాస్వామ్య వాదిగా ముద్రపడిన తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూయే గవర్నర్ల వ్యవస్థపై తొలి మరక పడటానికి, ఫెడరల్ వ్యవస్థ మనుగడపై సందేహాలు ముసురుకోవటానికి కారకుడు కావటం ఒక వైచిత్రి. ఆనాటి కేరళ గవర్నర్ ద్వారా తనకు కావలసిన నివేదిక తెప్పించుకుని రాజ్యాంగంలోని 356 అధికరణ కింద 1959లో నంబూద్రిపాద్ నేతృత్వంలోని వామపక్ష ప్రభుత్వాన్ని సాగనంపేవరకూ నెహ్రూ విశ్రమించలేదు.

అనంతరకాలంలో ప్రధాని అయిన ఆయన కుమార్తె ఇందిరాగాంధీ రికార్డు స్థాయిలో 50 సార్లు ఆ అధికరణాన్ని ఉపయోగించుకుని తనకు గిట్టని రాష్ట్ర ప్రభుత్వాలను రద్దు చేశారు. అటు తర్వాత వచ్చిన సంకీర్ణ రాజకీయ యుగంలో దాన్ని పెద్దగా ఎవరూ ఉపయోగించ లేదు. విపక్ష ఏలుబడిలో ఉంటున్న రాష్ట్రాల్లో గవర్నర్లకూ, సీఎంలకూ వివాదం ఏర్పడే ధోరణి తరచు కనబడటం మాత్రం వాస్తవం. అలాగని అన్నిచోట్లా అలా లేదు. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ బిహార్ గవర్నర్‌గా ఉన్నకాలంలో అప్పటికి బీజేపీ వ్యతిరేక కూటమిలో ఉన్న నితీశ్ కుమార్ ముఖ్య మంత్రిగా ఉన్నా ఆ ఇద్దరి మధ్యా పొరపొచ్చాలు రాలేదు. ప్రస్తుత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము కూడా గవర్నర్‌గా పనిచేసినప్పుడు పెద్దగా వివాదాల్లోకెక్కలేదు. కానీ కేరళ గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్, తెలంగాణ గవర్నర్ తమిళసైలకు అక్కడి రాష్ట్ర ప్రభుత్వాలతో పొరపొచ్చాలు ఎడతెగకుండా సాగు తూనే ఉన్నాయి.

తమిళనాడు గవర్నర్ తన వ్యవహారశైలితో ఏం చెప్పదల్చుకున్నారో అర్థంకాదు. ఆయన బీజేపీ నేతృత్వంలోని కేంద్ర సర్కారు ప్రోత్సాహంతోనే ఇలా చేస్తున్నారని డీఎంకే నేతలు ఆరోపించటం వల్ల ఆ రాష్ట్రంలో బీజేపీకి రాజకీయంగా నష్టమే తప్ప లాభం ఉండదు. పైగా తమిళనాట నీరాజ నాలందుకునే పెరియార్, అన్నాదురైల పేర్లూ...అన్నిటికీ మించి అంబేడ్కర్ వంటి మహనీయుడి ప్రస్తావన ససేమిరా సమ్మతం కాదని పరోక్షంగా తెలియజెప్పటం ఏమేరకు సబబో రవి ఆత్మవిమర్శ చేసుకోవాలి.

ఒక రాష్ట్ర ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వానికీ, అక్కడ గవర్నర్‌గా నియమితులైనవారికీ మధ్య ఆధిపత్య పోరు ఎడతెగకుండా సాగటం వల్ల ఏమాత్రం ప్రయోజనం లేకపోగా ప్రజాస్వామ్య వ్యవస్థకు తీరని నష్టం కలగజేస్తుంది. ఇలాంటి వివాదాలు చెలరేగినప్పుడల్లా పరస్పరం విమర్శలు చేసుకోవటం, రాజ్యాంగ సంక్షోభం తలెత్తటం, ఆ తర్వాత మరో కొత్త తగువు బయల్దేరేవరకూ మౌనం వహించటం కాక... గవర్నర్ల అధికారాలు, వారి పరిధులు, పరిమితులపై సరైన దిశగా చర్చ జరిగి వర్తమాన కాలానికి అనుగుణమైన విధానం రూపుదిద్దుకోవటం శ్రేయస్కరం.

# లెజెండ్ బ్లడ్ డొనేషన్ డ్రైవ్ విజవంతం చేయాలి - బొల్లా వెంకన్న, వడ్డిల్లి సాంబశివరావు



**(వి న్యూస్ బంటిమిల్లి):** స్వర్గీయ నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి సందర్భంగా జనవరి 18వ తేదిన ఆంధ్ర, తెలంగాణ లో ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో లెజెండ్ బ్లడ్ డొనేషన్ నిర్వహిస్తున్న స్వచ్ఛంద రక్తదాన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని అఖిల భారత ఎన్టీఆర్ అభిమాన సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి బొల్లా వెంకన్న, అఖిల భారత ఎన్టీఆర్ అభిమాన సంఘం ఉపాధ్యక్షులు వడ్డిల్లి పాంబశివరావులు పిలుపునిచ్చారు. హైదరాబాద్ బంజారాహిల్స్ , విశాఖపట్నం వాల్తేరు రోడ్డులో, తిరుపతి కోట కొమ్మాల స్ట్రీట్ లో ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు ద్వారా నిర్వహించబడును. ఎన్టీఆర్ శతజయంతి ఉత్స్యవాలు నిర్వహిస్తున్న సందర్భంగా ఈ రక్తదాన కార్యక్రమాన్ని అన్ని చోట్ల ఘనంగా నిర్వహించినహో ఎన్టీఆర్ హొఖ్యాతి చరిత్రలో నిలిచిపోవాలని బొల్లా, వడ్డిల్లి కోరారు.

# చిరు వ్యాపారులకు జగనన్న తోడు - జిల్లా కలెక్టర్

**(వి న్యూస్ మచిలీపట్నం):** వడ్డీలేని రుణాలను అందిస్తూ చిరు వ్యాపారుల ఉపాధికి జగనన్న తోడు పథకం అండగా నిలబడుతుందని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా అన్నారు. తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చిరు వ్యాపారులు, సాంప్రదాయ వృత్తిదారులకు జగనన్న తోడు పథకం 6వ విడత ద్వారా రూ. 10 వేల వరకు ఆర్థిక సహాయం, అదే విధంగా గతంలో బ్యాంకుల నుండి రుణాలు పొందిన వారికి వారి బ్యాంకు ఖాతాల్లో వడ్డీ జమచేసే కార్యక్రమంలో కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా వర్చువల్గా పాల్గొన్నారు. పూర్తి వడ్డీ భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తూ ఒక్కొక్కరికీ రూ. 10 వేల చొప్పున జిల్లాలో ఇప్పటి వరకు 56,253 మంది లబ్దిదారులకు రూ. 57.27 కోట్లను 5 విడతలుగా మంజూరు చేసింది. మచిలీపట్నం నియోజకవర్గం పరిధిలో 3,997 మంది లబ్దిదారులకు రూ.11.15 లక్షలు, అవనిగడ్డ నియోజకవర్గం 4,676 మంది లబ్దిదారులకు రూ.10.10 లక్షలు, గన్నవరం నియోజకవర్గం 3,761 మంది లబ్దిదారులకు రూ.9.97 లక్షలు, గుడివాడ నియోజకవర్గం 3,060 మంది లబ్దిదారులకు రూ.7.25 లక్షలు, పామర్రు నియోజకవర్గం 6,279 మంది లబ్దిదారులకు రూ.15.33 లక్షలు, పెడన నియోజకవర్గం 4,192 మంది లబ్దిదారులకు రూ.10.23 లక్షలు, పెనమలూరు నియోజకవర్గంలో 5,085 మంది లబ్దిదారులకు రూ.11.54 లక్షలు



కలిపి మొత్తం 31,050 మంది లబ్దిదారులకు రూ.75.58 లక్షల వడ్డీ రాయితీని రాష్ట్ర ప్రభుత్వం జమ చేసింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిరుపేదలైన చిరు వ్యాపారులు, హస్తకళాకారులు, సాంప్రదాయ చేతి వృత్తుల వారికి అండగా ఉంటూ వారి ఉపాధికి ఊతమిస్తూ ఆర్థికంగా బలపడేలా, పూర్తి వడ్డీ భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తూ ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున రుణాన్ని అందిస్తూ జగనన్న తోడు పథకంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డి వారికి అండగా ఉంటున్నారని అన్నారు. లబ్దిదారులు బ్యాంకులకు కట్టిన వడ్డీ మొత్తాన్ని ప్రతి 6 నెలలకు ఒకసారి నేరుగా లబ్దిదారులు బ్యాంకు ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వమే జమ చేస్తుందని, సకాలంలో రుణాలు చెల్లించిన వారికి నిత్యం మూలధనం అందుబాటులో ఉండే విధంగా ఏ ఏడాదికి ఆ ఏడాది రుణాల మొత్తాన్ని పెంచుతూ బ్యాంకుల ద్వారా వడ్డీ లేని రుణాలను అందిస్తామన్నారు. అర్హత ఉన్న వారు గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ డిఎ పీడీ పిఎస్ఆర్.ప్రసాద్, మచిలీపట్నం నగరపాలక సంస్థ కమీషనర్ చంద్రయ్య, ఇతర అధికారులు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కరగ్రహారం లే అవుట్ మెరక పనులకు గ్రామస్తులు సహకరించాలి



**(వి న్యూస్ మచిలీపట్నం):** నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించిన కరగ్రహారం జగనన్న లే అవుట్ మెరక చేయడానికి బే ఆఫ్ బెంగాల్ ల్యాండ్ (ప్రభుత్వ భూమి) నుండి దిబ్బలుగా ఉన్న మట్టి తరలించి మెరక చేయడానికి ఉపయోగించడం జరుగుతున్నదని బందరు తహసిల్దారు డి. సునీల్ బాబు తెలిపారు. బుధవారం బందరు మండలం తపసిపూడి గ్రామం వద్ద బే ఆఫ్ బెంగాల్ ల్యాండ్ (ప్రభుత్వ భూమి) నందు దిబ్బలుగా ఉన్న మట్టి తరలించే పనులు తహసిల్దారు రెవెన్యూ, పోలీస్ సిబ్బందితో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా తహసిల్దారు మాట్లాడుతూ కొంత మంది కొంత మంది జనసేన జెండాలతో వచ్చి వాటర్ రావచ్చనే భయంతో మట్టి తరలింపు పనులు అపారని, వారికి వాస్తవాలు వివరించడం జరిగిందని, పనులు తిరిగి ప్రారంభించడం జరిగిందన్నారు. గ్రామానికి చాలా దూరంగా ఉన్న దిబ్బలుగా ఉన్న ప్రాంతంలోనే మట్టి తరలించడం జరుగుచున్నదని అన్నారు. పోర్టు అభివృద్ధి కోసం డ్రెడ్జింగ్ చేసేటప్పుడు వచ్చే మట్టితో గుంటలు తిరిగి పూడ్చే చర్యలు తీసుకోనేలా గుత్తేదారులకు చెప్పడం జరుగుతుందన్నారు. ఎవరికైన అభ్యంతరాలు ఉంటే తహసిల్దారు కార్యాలయంలో సంప్రదించి తమ అనుమానాలు నివృత్తి చేసుకోవచ్చని, అంతేగాని పనులు ఆపకూడదని అన్నారు. మంచి పని కోసం ప్రభుత్వం చేస్తున్న పనులకు సహకరించి పేదలు వారికిచ్చిన ఇళ్ల స్థలాల్లో స్థలాల్లో ఇళ్లు నిర్మించుకునేలా చూడాల్సిన అవసరం ఉందన్నారు.

# రాష్ట్రంలో కేబినెట్ మంత్రులకూ గౌరవం లేదు: గిడుగు రుద్రరాజు

**కడప:** ఈనెల 26 నుంచి ప్రజాక్షేత్రంలోకి వెళ్లబోతున్నామని ఏపీ పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు అన్నారు. కాంగ్రెస్ పార్టీ సంస్థాగత అభివృద్ధి కోసం జిల్లాల్లో పర్యటిస్తున్నట్లు చెప్పారు. వైఎస్సార్ జిల్లా పర్యటనలో భాగంగా కడప నగరంలో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో రుద్రరాజు మాట్లాడారు. రాహుల్‌గాంధీ చేపట్టిన 'భారత్ జోడో యాత్ర'కు రాష్ట్రంలో అనూహ్య స్పందన వచ్చిందన్నారు. జనవరి 26 నుంచి 2 నెలల పాటు పాదయాత్ర చేయనున్నట్లు చెప్పారు.

"రాష్ట్రంలో అన్యాయాలు, అక్రమాలు పెరిగాయి. కేబినెట్ మంత్రులకు కూడా గౌరవం లేదు. సర్పంచ్‌లకు నిధులు, విధులు లేకుండా పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేశారు. కేంద్రంలో భాజపా అధికారంలోకి వచ్చాక మైనారిటీలు అభద్రతా భావంతో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రథమ శత్రువు సీఎం జగన్. రాష్ట్ర అభివృద్ధిపై ఆయనకు చిత్తశుద్ధి ఉంటే అఖిలపక్షాన్ని ఢిల్లీ తీసుకెళ్లాలి.

# నెల్లూరు రవీంద్ర భారతి స్కూల్ లో ఘనంగా సంక్రాంతి వేడుకలు



**(వి న్యూస్ మచిలీపట్నం):** స్థానిక సుకర్లాబాద్ నందు ఉన్నా నెల్లూరు రవీంద్ర భారతి స్కూల్ నందు ఘనంగా సంక్రాంతి సంబరాలు వేడుకలు. సూర్యుడు మకర రాశి లోనికి ప్రవేశిస్తాడు. అప్పటి నుంచి సంక్రాంతి నెల ప్రారంభమవుతుంది. మన పూర్వికుల మంచి వస్తున్న ఆచారాలు, సాంప్రదాయాలను విద్యార్థుల్లో పెంపొందించే ఉద్దేశంతో ఈ కార్యక్రమం స్కూల్ నందు నిర్వహించారు. దీనిలో భాగంగా రంగవల్లి, బొమ్మల కొలువు, భోగిమంటలు, పాల పొంగళ్ళు , గంగిరెద్దులు, కోడిపూజులును ప్రదర్శించి వాటి విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిన్నారి విద్యార్థిని విద్యార్థులకు భోగి పళ్ళు పోసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హరిణి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పురాతన సాంప్రదాయాలను మరువకూడదని దాని యొక్క విశిష్ఠతను వివరించారు. ఈ కార్యక్రమంలో జి.యమ్.శివారెడ్డి డీన్. శ్రీకాంత్ , ప్రిన్సిపాల్ హరిణి , ఉపాధ్యాయుల బృందం. విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఈనెల 25వ తేదీ లోపున ఆశించిన స్థాయిలో గృహ నిర్మాణంలో పురోగతి లేకపోతే సంబంధిత అధికారులపై చర్యలు

**(వి న్యూస్ మచిలీపట్నం):**

జగనన్న కాలనీలలో ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని ఈనెల 25వ తేదీ లోపున ఆశించిన స్థాయిలో పురోగతి లేకపోతే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను హెచ్చరించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ తో కలిసి మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలోని గృహ నిర్మాణాల పురోగతిపై సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, అధికారులతో సమీక్షించి గృహ నిర్మాణాల పురోగతి అత్యల్పంగా ఉన్న మండలాలో వాస్తవ స్థితిగతులపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా మాట్లాడుతూ, నవరత్నాలు – పేదలందరికీ ఇల్లు కింద జగనన్న హౌసింగ్ లేఔట్ లో ఇళ్ల నిర్మాణ పనుల ప్రగతిలో అశ్రద్ధ జాప్యం, ఆదేశాల అమలులో కనబరుస్తున్న నిర్లక్ష్యాన్ని తక్షణమే విడిచి పెట్టాలన్నారు. సచివాలయాల వారీగా కేటాయించిన వారాంతపు లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. గృహ నిర్మాణాలకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తున్న నేపథ్యంలో ఇళ్ల నిర్మాణాలను అలక్ష్యం చేయకుండా కేటాయించిన లక్ష్యాన్ని నిర్దేశిత గడువులోగా అన్ని దశలలో పురోగతి తీసుకురావాలని వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. మిగిలిన గృహాలను అన్ని స్టేజిల్లో పూర్తి చేసేందుకు నియోజకవర్గ స్పెషల్ అధికారులు, హౌసింగ్ అధికారులు, సంబంధిత మండల తాసిల్దారులు, ఎంపీడీవోలు, సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. గృహ నిర్మాణాల విషయంలో అత్యల్ప స్థాయిలో పురోగతి పెదపారుపూడి మండలం చూపిందని కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు. వారాంతపు లక్ష్య ప్రగతిలో పలు సచివాలయాలు వెనుకబడి వున్నాయని, ఆ విధంగా ఎందుకు ఉన్నాయని అందుగల కారణాలేంటని సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సంబంధిత మండల తాసిల్దార్, ఎంపీడీవోలను కలెక్టర్ ప్రశ్నించారు. ప్రతి మండలంలో దాదాపు మూడు సచివాలయాల గృహ నిర్మాణాల ప్రగతి లక్ష్యాన్ని సాధించలేదన్నారు. లేఅవుట్లో గృహం నిర్మించుకోవడానికి ఆసక్తి చూపని వారిని గుర్తించి




వారికి ఇల్లయినా కట్టుకోవాలి లేదంటే లబ్ధిదారుడు చేత నోటీపై చేసి నాట్ విల్లింగ్ అని రాయించాలన్నారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఏ ఏ స్టేజిలో ఇళ్ల నిర్మాణాలు పూర్తయితే జియో ట్యాగింగ్ చేసి, యం.బుక్ లో నమోదు చేయాలన్నారు ఆయా నిర్మాణ దశలకు సంబంధించిన బిల్లులను ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. జగనన్న హౌసింగ్ లేఔట్ లో ఇళ్ల నిర్మాణం ఊపందుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇళ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతోందని, ఎప్పటికప్పుడు ఇళ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేసి స్టేజి అప్డేషన్ చేయాలన్నారు. ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక, స్టీల్, సిమెంట్ లను లేఅవుట్లకు ఎప్పటికప్పుడు సరఫరా చేసేలా చూడాలని, సకాలంలో ఇళ్ల నిర్మాణాలు పూర్తి అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నిత్యం ఇళ్ల నిర్మాణాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కేటాయించిన లక్ష్యాలను చేరుకునేలా పని చేయాలని, లబ్ధిదారులకు కూడా నిర్మాణాలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రగతి తక్కువగా ఉన్న సచివాలయాలన్నీ వచ్చే వారానికి ప్రగతి తీసుకురావాలని ఇందుకు సంబంధించి నియోజకవర్గ స్పెషల్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి ప్రణాళిక లేకుండా ఎలా ప్రగతి చూపిస్తారని సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లను ప్రశ్నించారు. ప్రతి ఒక్కరూ వచ్చే వారానికి ప్రగతి చూపిస్తామని చెప్పడంపై ఈ వారం ఏం పని చేశారని అడిగితే పొంతన లేని సమాధానాలు చెప్తున్నారని అన్నారు. సచివాలయాలకు టార్గెట్ కూడా చాలా తక్కువగా ఉందని చేయలేక పోవడానికి గల కారణాలను తెలపాలని ఆమె ప్రశ్నించారు. రూఫ్ లెవెల్, రూఫ్ కాస్ట్ స్థాయిలో ఉన్న గృహాలను కూడా పూర్తి చేయలేకపోతున్నారని ప్రత్యేక దృష్టి పెట్టి పూర్తి చేయించాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎప్పటికప్పుడు బిల్లులు అప్లోడ్ చేయడంతో పాటు ప్రతి వారం నిర్దేశిత ప్రగతిని సాధించాలన్నారు. ఈ వీడియో సమీక్షా సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వర్లు, డ్వామా పి.డి. జీవి సూర్యనారాయణ, పంచాయతీరాజ్ ఎస్ ఇ ఎం. ఈరాస్వామి, టిడ్కో ప్రాజెక్ట్ ఆఫీసర్ బి. చిన్నోడు, హౌసింగ్ ఈఈ, మున్సిపల్ కమీషనర్లు, అన్ని మండలాల తాసిల్దార్లు, ఎంపీడీవోలు, లేఅవుట్ స్పెషల్ ఆఫీసర్లు, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్లు, విద్యుత్, ఆర్డబ్ల్యూఎస్, హౌసింగ్ డిఈలు, ఏఈలు, సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి అంబటిపై తక్షణమే కేసు నమోదు చేయండి: గుంటూరు కోర్టు ఆదేశం

**గుంటూరు :** ఏపీ మంత్రి అంబటి రాంబాబుపై కేసు నమోదు చేయాలని గుంటూరు జిల్లా కోర్టు ఆదేశించింది. అంబటి నేతృత్వంలో 'వైఎస్సార్ సంక్రాంతి లక్కీ డ్రా' పేరుతో సత్తెనపల్లిలో వైకాపా నేతలు టికెట్లు అమ్ముతున్నారని జనసేన నేతలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. స్వయంగా మంత్రి అంబటి కూడా లాటరీ టికెట్లు అందరూ కొనాలని బహిరంగంగా ప్రకటించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి సంక్షేమ పథకాలు పొందుతున్న లబ్ధిదారులే లక్ష్యంగా టికెట్లు విక్రయిస్తున్నారని తెలిపారు. దీనిపై సత్తెనపల్లి కేసు నమోదు చేయకపోవడంతో గుంటూరు కోర్టులో జనసేన నేత గాదె వెంకటేశ్వరరావు పిటిషన్ దాఖలు చేశారు. మంత్రి అంబటి లాటరీ టికెట్ల కోసం చేసిన ప్రచార వీడియోను కోర్టుకు సమర్పించారు. రాష్ట్రంలో లాటరీ వ్యాపారానికి అనుమతి లేకపోయినా బహుమతుల పేరిట టికెట్లు విక్రయిస్తూ ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని పిటిషన్ లో పేర్కొన్నారు. కేసు విచారించిన న్యాయమూర్తి అంబటిపై తక్షణమే కేసు నమోదు చేసి విచారణ చేపట్టాలని పోలీసులను ఆదేశించారు.

# రైతుల నుంచి అర్జీలు స్వీకరించిన జాయింట్ కలెక్టర్



**(వి న్యూస్ గుడివాడ):** బాపులపాడు మండలం, మల్లవల్లి గ్రామ పరిధిలో సర్వే నెం.11 లోని యం.1460.06 సెంట్ల భూమిలో ఏ పి ఐ ఐ సి కి కేటాయించిన భూములలో ఆక్రమణ చేసి సాగు చేసుకున్న రైతులకు నష్టపరిహారం అందించుటకు ఆయా రైతుల నుంచి జాయింట్ కలెక్టర్ డా. అపరాజిత సింగ్ అర్జీలను స్వీకరించారు. బుధవారం గుడివాడ రెవెన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా నియమించిన త్రిసభ్య కమిటీ సభ్యులు జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు, గుడివాడ రెవెన్యూ డివిజనల్ అధికారి పి.పద్మావతి తో కలిసి జాయింట్ కలెక్టర్ డా.అపరాజిత సింగ్ అర్జీలను స్వీకరించారు. నష్టపరిహారం కోరుతూ రైతులు సమర్పించిన అర్జీలపై విచారణ చేపట్టి తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో తహసీల్దార్లు రాధిక, మల్లిఖార్జునరావు, రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై బిజెపి పోరాటం ఆగదు బిజెపి పట్టణ అధ్యక్షుడు కట్టమూరి ఉమామహేశ్వరరావు (ఈశా)




**(వి న్యూస్ పిడుగురాళ్ల):** పిడుగురాళ్ల పట్టణంలోని ప్రజా సమస్యలపై బిజెపి పోరాటం ఆగదని బిజెపి పట్టణ అధ్యక్షుడు కట్టమూరి ఉమామహేశ్వరరావు (ఈశా) అన్నారు. పిడుగురాళ్ల పట్టణంలోని బిజెపి కార్యాలయంలో మంగళవారం ఉదయం విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కట్టమూరి ఉమామహేశ్వర రావు ( ఈశా) మాట్లాడుతూ పిడుగురాళ్ల పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులు కుంటుపడుతున్నాయని వాటి వలన పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. పట్టణంలోని ప్రధాన సమస్య అయినా ట్రాఫిక్ నియంత్రణపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. ప్రధాన రహదారిపై ట్రాఫిక్ నియంతరణ అధికారులు సరైన చర్యలు తీసుకోవడం లేదని తద్వారా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే పట్టణ ప్రధాన రహదారి విస్తరణ పనులు అస్తవ్యవస్థగా ఉన్నాయని విమర్శించారు. విస్తరణ పనులు ఒక దిశా దశ లేకుండా అధికారులు ఇష్టమొచ్చినట్లు విస్తరణ పనులు చేపడుతున్నారు. ముఖ్యంగా కొన్ని ప్రాంతాలలో రోడ్డు వెడల్పు తగ్గించటం, మరో ప్రాంతంలో అధికంగా వెడల్పు చేయటంపై ఆయన తీవ్రంగా విమర్శించారు. రోడ్డు విస్తరణ పనులు సంబంధించిన పనులకు సంబంధించిన వివరాలు ఇవ్వాలని అధికారులను పలుమార్లు అడిగినప్పటికీ అధికారులు దాటవేస్తున్నారు. అలాగే పట్టణానికి బైపాస్ రోడ్డు వేస్తామని స్థానిక శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి వాగ్దానం చేశారని బైపాస్ పూర్తి చేస్తామన్నారు కానీ నేటికీ మూడు సంవత్సరాలు గడిచినప్పటికీ బైపాస్ పనులు అసంపూర్తిగానే ఉన్నాయని ఆయన ఎద్దేవా చేశారు. పిడుగురాళ్ల పట్టణ అభివృద్ధికి బిజెపి తనవంతుగా కృషి చేస్తుందన్నారు. గత మూడేళ్లుగా పట్టణంలో జరిగే అభివృద్ధి పనులను సమీక్షించామని 33 వార్డులలో జరుగుతున్న అభివృద్ధిపై తాము స్పందించి ప్రజలకు సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేశామన్నారు. దేశంలో ప్రజా సంక్షేమ కోసం పాటుపడుతున్న పార్టీ బిజెపి అని మోడీ అధ్యక్షతన దేశ సంక్షేమం కోసం అనేక ప్రభుత్వ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వి వెంకయ్య కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి, ఉల్లి రమాదేవి బిజెపి మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు, విజయ్ కుమార్ ఎస్ టి మోర్చా ప్రెసిడెంట్, సారధి కృష్ణ , స్వామీజీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# పుంగనూరులో పెద్దిరెడ్డి రాజ్యాంగం..

## అమిత్ షాకు ఫిర్యాదు చేసిన స్థానిక నేత బోడె రామచంద్రయాదవ్



**దిల్లీ :** పుంగనూరులో ఏపీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజ్యాంగం నడుస్తోందని స్థానిక నేత బోడె రామచంద్రయాదవ్ కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కలిసి ఫిర్యాదు చేశారు. ఇటీవల పుంగనూరులో వైకాపా గూండాలు తనను, తన కుటుంబాన్ని చంపడానికి దాడులు చేశారని హోం మంత్రికి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం, వైకాపా పై ఆరోపణలు చేస్తే దాడులకు తెగబడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

"గత నెలలో మంత్రి పెద్దిరెడ్డి తన అనుచరులతో దాడి చేయించారు. ఇప్పటి వరకు పోలీసులు ఎవరిపైనా చర్యలు తీసుకోలేదు. మంత్రి పెద్దిరెడ్డిపై ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయలేదు. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయి. రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగానికి బదులు.. జగన్ మోహన్‌రెడ్డి రాజ్యాంగం నడుస్తోంది. దాడి గురించి అమిత్ షా అన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. విచారణ జరిపి దాడి చేసిన వారిపై తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. నాకు భద్రత కల్పిస్తామని హోం మంత్రి హామీ ఇచ్చారు. 2019లో పుంగనూరు నుంచి పోటీ చేశా.. వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత నాపై దాడి చేశారు. గత నెల 4న రైతు బేరి, రైతులపై చేస్తున్న దాడులపై చర్చించేందుకు సమావేశం పెట్టుకున్నాం. ఆ మీటింగ్ జరగకుండా అడ్డుకున్నారు. హైకోర్టు ఆదేశాలు ఇచ్చినా.. సభ పెట్టుకోనివ్వలేదు. పుంగనూరులో పెద్దిరెడ్డి రాజ్యాంగం నడుస్తోంది. నా ఇంటిపై దాడి చేసి నా కుటుంబాన్ని హతమార్చే ప్రయత్నం చేశారు.. దీనికి పోలీసు వ్యవస్థ కూడా కారణమే" అని రామచంద్రయాదవ్ వెల్లడించారు.


# రామ్ దాస్ అత్వాలే కి ఘన స్వాగతం



**(వి న్యూస్ హైదరాబాద్):** కేంద్ర సమాజిక న్యాయశాఖ మంత్రి రామ్ దాన్ అత్వాలే కి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో ఘనంగా స్వాగతం పలికిన రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అత్వలే) జాతీయ కౌన్సిలింగ్ మెంబర్ పేరం శివ నాగేశ్వర్ గౌడ్ , రివబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా(అత్వాలే) తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు రోజా రాణి. కార్యదర్శి బాబురావు, ప్రధాన కార్యదర్శి ప్రసాద్. పోరాటాల రామన్న. వరంగల్ జిల్లా అధ్యక్షురాలు పూర్ణ అక్క, ఖమ్మం నల్గొడ జిల్లాల ఇంఛార్జి నకిరేకంటి సంజీవ్ రావు, రమేష్ బాబు ,సునీల్ కుమార్, తదితరులు స్వాగతం పలికారు..

# గుడివాడలో టీడీపీకి "సంక్రాంతి గండం" తప్పేట్టు లేదు

- అర్చకులు, హిందువులను విస్మరించడంపై భిన్న స్వరాలు
- క్రిస్మస్ కు పాస్టర్లకు రూ.50వేల వరకు కానుకలు
- చర్చిలకు ప్యాంట్స్, షర్ట్స్, చీరలు, కేక్ ల పంపిణీలు
- దేవాలయాలను పట్టించుకోక పోవడంపై విమర్శలు
- ఇవన్నీ సేవా కార్యక్రమాలైతే విమర్శలకు తావుండదు
- రాజకీయాలకు ముడిపెడుతున్న టీడీపీకి "సీన్ రివర్స్"
- పూర్వ వైభవం వస్తోన్న టీడీపీకి ఒక వర్గం ఓట్లు డౌట్



**(వి న్యూస్ గుడివాడ):** కృష్ణాజిల్లా గుడివాడ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి సంక్రాంతి గండం తప్పేట్టుగా కన్పించడం లేదు. ఏడాదిలో అతిపెద్ద పండుగ సంక్రాంతికి తమను విస్మరించడంపై ఒక మెజార్టీ వర్గం నుండి భిన్నస్వరాలు వినిపిస్తున్నాయి. దీనికి డిసెంబర్, జనవరి నెలల్లో వరుసగా రెండు పెద్ద పండుగలు రావడమే కారణంగా తెలుస్తోంది. గుడివాడ చరిత్రలో ఇప్పటి వరకు ఎంతో మంది ట్రస్ట్ లు, ఫౌండేషన్ లను నెలకొల్పి సేవాకార్యక్రమాలను నిర్వర్తిస్తూ వస్తున్నారు. కొందరు సేవ చేయడానికే పరిమితం కాగా మరికొందరు సేవకు, రాజకీయాలకు ముడిపెడుతూ వచ్చారు. అలా రాజకీయాల్లోకి వచ్చిన వారు ఏ ఒక్క వర్గంపై వ్యత్యాసం చూపకుండా అందరితోనూ మమేకమయ్యారు. ఈ నేపథ్యంలో గుడివాడ నియోజకవర్గంలో ఒక వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని క్రిస్మస్ పండుగకు పెద్దఎత్తున కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. నియోజకవర్గంలోని అనేక చర్చిల్లో స్థాయిని బట్టి రూ.50వేల వరకు కానుకలు, చర్చిలకు వచ్చే భక్తులకు ప్యాంట్, షర్ట్ లు, చీరలు, కేక్ లు, స్వీట్స్ తదితరాలను పంపిణీ చేయడం జరిగింది. ఇవన్నీ సేవా కార్యక్రమాలైతే ఎటువంటి విమర్శలకు తావుండదు. ఇంతలో జనవరి నెల్లోనే హిందువులు జరుపుకునే అతిపెద్ద పండుగ సంక్రాంతి వచ్చేసింది. ఈ పండుగ జరుపుకునే మెజార్టీ వర్గం ప్రజలు, దేవాలయాల్లోని అర్చకులను విస్మరించడంపై పెద్దఎత్తున అసంతృప్తులు వెల్లువెత్తుతున్నట్టుగా తెలుస్తోంది. ఈ నేపథ్యంలో సేవా కార్యక్రమాలను తెలుగుదేశం పార్టీ రాజకీయాలతో ముడిపెడితే మాత్రం ఆ పార్టీకి సీన్ రివర్స్ అయ్యే పరిస్థితులు స్పష్టంగా కన్పిస్తున్నాయి. రాజకీయాల్లోకి రావాలనుకున్నవారు ఎటువంటి వ్యత్యాసం చూపకుండా అన్నివర్గాలనూ సమానంగా చూడాల్సి ఉంటుంది. వ్యత్యాసం చూపారన్న భావన కలిగితే మాత్రం తెలుగుదేశం పార్టీ పని అక్కడితే అయిపోయిందన్న అభిప్రాయం ప్రజల నుండి వచ్చే ప్రమాదం ఉంటుందని పలువురు రాజకీయ విశ్లేషకులు అనుమానిస్తున్నారు. తెలుగుదేశం పార్టీలో గుడివాడ నియోజకవర్గ ఇన్ ఛార్జిగా ఉన్న రావి వెంకటేశ్వరరావు విషయానికొస్తే ఆయన నాయకత్వంలోనే పార్టీ పూర్వ వైభవం కోసం టీడీపీ శ్రేణులంతా పనిచేస్తున్నాయి. అయితే సేవాకార్యక్రమాల ముసుగులో టీడీపీ కండువాలు కప్పుకున్న కొంత మంది ఒక వర్గానికి ఆకుల్లో, మరో వర్గానికి కంచాల్లో అన్న చందంగా వ్యవహరిస్తే మాత్రం తెలుగుదేశం పార్టీకి మెజార్టీ వర్గం ఓట్లు డౌటేనని బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు. ఇదంతా తెలిసో, తెలియకో గాని ఒక వర్గానికి తెలుగుదేశం పార్టీ దగ్గరవుతూనే మరో వర్గానికి అందనంత దూరమవుతుండడం ఇప్పుడు గుడివాడ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. గత 15 రోజుల కిందట క్రిస్మస్ పండుగ సమయంలో ఉన్న పరిస్థితులు తెలుగుదేశం పార్టీకి అనుకూలిస్తాయని అందరూ భావించారు. అయితే సంక్రాంతి పండుగ నాటికి మెజార్టీ వర్గమే దూరమయ్యే పరిస్థితి ఏర్పడింది. దీన్ని టీడీపీ అధిష్టానం చక్కదిద్దడం కూడా తలకుమించిన పనేనని భావిస్తున్నారు. క్రిస్మస్, సంక్రాంతి పండుగల నేపథ్యంలో ఏర్పడిన పరిస్థితులను తెలుగుదేశం పార్టీ ఏ విధంగా అధిగమిస్తుందో చూడాలి. ఒక వర్గానికి ప్రాధాన్యమిస్తూ నిర్వహించిన వాటిని సేవాకార్యక్రమాలుగా సమర్థించుకుంటారో లేక తెలుగుదేశం పార్టీకి సంబంధం లేదని వ్యతిరేకిస్తారో అన్నది చర్చనీయాంశంగా మారింది. ఒక వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని కార్యక్రమాలు నిర్వహిస్తే మిగతా వర్గాలు దూరమయ్యే పరిస్థితిని ఏ మాత్రం పట్టించుకోకుండా మరిన్ని కార్యక్రమాలను చేపట్టేందుకు ముందుకెళ్లడం జరిగితే తెలుగుదేశం పార్టీ భూస్థాపితమవుతుందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇదే జరిగితే వచ్చే ఎన్నికల నాటికి ఒక వర్గం ప్రజలు తెలుగుదేశం పార్టీకి శాశ్వతంగా దూరమయ్యే పరిస్థితి ఉంటుందని టీడీపీ సీనియర్లు సైతం ఆందోళన చెందుతున్నారు.

# సమగ్రశిక్షాలో ఔట్ సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగావకాశాలు

**(విన్యూస్, విజయవాడ):** సమగ్ర శిక్షా రాష్ట్ర కార్యాలయము నందు పొరుగు సేవలు(అవుట్ సోర్సింగ్) పద్ధతిలో జూనియర్ అసిస్టెంట్స్, డేటా ఎంట్రీ ఆపరేటర్స్ మరియు ఆఫీస్ సబార్డినేట్స్ గా పనిచేయుటకు అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులను కోరడమైనది. ఆసక్తి గల అభ్యర్థులు ఆన్ లైన్ ద్వారా తమ దరఖాస్తులను ఈ క్రింద తెలిపిన వెబ్ పోర్టల్ ద్వారా సమర్పించవలసినదిగా కోరారు. దరఖాస్తులు సమర్పించవలసిన చివరి తేది: 31.01.2023 సాయంత్రము 5:00 గం॥ లోపల పంపవలసినదిగా కోరారు.

అర్హతలు మరియు ఇతర వివరములు ఈ కార్యాలయము యొక్క క్రింది వెబ్ సైట్ నందు పొందగలరు. వెబ్ సైట్:హొప్ట్రజూం:// ఎంవ.ఖజూ.స్త్రశీజ.ఱఅ/ఞూజు మరియుహొప్ట్రజూం://ఖజూంయి.ఖజ్ఞశీఅశ్రీఱఅవ.ఱఅ పూర్తి వివరాల కోసం ఈ నెల 17 వెబ్ సైట్ల నుండి పొందవచ్చు.


V స్మార్ట్ యాడ్స్

**Insurance**
యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా అన్ని రకాల వాహనాలకు ఇన్సూరెన్స్ చేయించబడును. ఇన్సూరెన్స్ చేయించుకోదలచిన వారు సంప్రదించండి: టి.సి.ఎన్ శ్రీనివాస్. 9246761404 08672-221097

**మస్కిటో డోర్స్ & విండోస్**
చక్రిస్ మస్కిటోడోర్స్&విండోస్... అల్యూమినియమ్ మస్కిటో డోర్స్&విండోస్ తయారు చేయబడును. మరియు రిపేర్ చేయబడును. సంప్రదించండి: చక్రిస్ మస్కిటోడోర్స్&విండోస్ గొడుగుపేట-మచిలీపట్నం సెల్:9182197822 9121605277

**అద్దెకు ఇవ్వబడును**
జిల్లా కోర్టు సాయిబాబాగుడి ఎదురురోడ్డులో తూర్పు ఫేస్‌లో 1,2 ఫ్లోర్లలో కమర్షియల్ స్పేస్ అద్దెకు ఇవ్వబడును. బ్యాంకులకు, డాక్టర్లకు మొ॥లగు వారు సంప్రదించండి. లిఫ్ట్ సౌకర్యం కలదు.
సంప్రదించండి: 7997883575 9347576464 9515237110

**వి స్మార్ట్ యాడ్స్ కేవలం రూ.100/-లకే స్మార్ట్ యాడ్..**
సంప్రదించండి 9848667347

**ఆర్గానిక్ తేనె**
సెల్: 7981850205
ఆర్గానిక్ తేనె
మచిలీపట్నంలో... ఆర్గానిక్ తేనె కోసం సంప్రదించండి: 7981850205

**మచిలీపట్నం పరిసర ప్రాంత ప్రజలకు సదవకాశం**
వాటర్ సర్వీసింగ్ & ఇంజన్ ఆయిల్ (జనరల్ సర్వీస్‌తో)
కేవలం రూ. 449/-లకే
బైక్ జాబ్ కార్డు ఇవ్వబడుతుంది.
ప్రతి ఒక్కరు ఈ అవకాశమును వినియోగించుకోవలసినదిగా మనవి.
నందిని ఆటోమొబైల్
అన్నిరకముల టూవీలర్ స్పేర్ పార్ట్స్ & ఇంజన్ ఆయిల్స్ మరియు టైర్లు లభించును.
సెల్ : 7396 7396 79
నవరంగ్ ఆటో కన్సల్టెన్సీ
లక్ష్మీటాకీస్ సెంటర్, డి-మార్టు రోడ్, మచిలీపట్నం - 521 002.
సెల్ : 9848520822

**శ్రీ శివరామకృష్ణ జ్యోతిష్యాలయము**
శంకర మఠం ప్రక్కన, గొడుగుపేట, మచిలీపట్నం.
జాతక పరిశీలన చేసి వివాహ, ఉద్యోగ, వ్యాపార, సంతాన తదితర విషయాల్లో దోషాలకు పరిహారాలు సూచింపబడును.
వివాహ పొంతన పరిశీలింపబడును. సుముహూర్త నిర్ణయం చేయబడును.
సంప్రదించండి : 96407 54054-91828 17435

**తక్కువధరకే ప్రకటనలు**
ఇల్లు/స్థలం అమ్మలన్నా, కొనాలన్నా, అద్దెకు ఇవ్వాలన్నా, ఉద్యోగం కావాలన్నా, ఉద్యోగులు కావాలన్నా తక్కువ ధరతో విన్యూస్‌లో ప్రకటన ఇచ్చి నిశ్చింతంగా ఉండండి. మరిన్ని వివరాలకు సంప్ర: 9848667347

**అమ్మబడును**
మచిలీపట్నం శివారు రాడార్ కేంద్రం దగ్గర కళ్యాణీటౌన్‌షిప్‌లో 300గజాల ప్లాట్ అమ్మబడును. కావల్సిన వారు సంప్రదించండి: సెల్: 7032931205 సంప్రదించు వేళలు: ఉదయం11 - 2పిఎం

**వంట మనిషి కావలెను**
మచిలీపట్నం జల్లువారితోట డీమార్టు వెనుక నలుగురు గల కుటుంబంనకు వంట మనిషి కావలెను. (నాన్‌వెజ్) సంప్రదించండి: (ఉదయం10 నుంచి2గంటల) సెల్:7032931205

**స్థలం అమ్మబడును.**
డోకిపర్రు వెంకటేశ్వరస్వామి గుడి సమీపంలో నిడుమోలు-కౌతవరం మెయిన్ రోడ్డులో 16సెంట్ల భూమి అమ్మకానికి కలదు. 60-120 సైజులో గల కమర్షియల్ భూమి కావల్సిన వారు వెంటనే సంప్రదించండి:
సంప్రదించండి: 7997883575 9347576464

# విద్యుత్ సవరణ బిల్లు 2020 ఉపసంహరించాలి

## - కనీస మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేయాలి
## - జనవరి 26న జిల్లా కేంద్రాల్లో జరిగే ట్రాక్టర్ల ర్యాలీ జయప్రదం చేయండి
## - ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి సమావేశం పిలుపు



**(వి న్యూస్, విజయవాడ):** కేంద్ర ప్రభుత్వం గత ఏడాది ఢిల్లీ రైతు ఉద్యమం సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో దానికి నిరసనగా జాతీయస్థాయిలో సంయుక్త కిసాన్ మోర్చా పిలుపుమేరకు జనవరి 26 రిపబ్లిక్ డే రోజు రైతులతో ట్రాక్టర్ల ర్యాలీ నిర్వహించాలని పిలుపు ఇచ్చిన నేపథ్యంలో దానిని అమలు చేయడానికి బుధవారం ఉదయం విజయవాడలోని ప్రెస్ క్లబ్ లో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి ఆధ్వర్యంలో రైతు సంఘాలు, ప్రజాసంఘాల తో సమావేశం నిర్వహించారు. సమితి కన్వీనర్ మాజీ వ్యవసాయ శాఖ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2014 నుంచి ఇప్పటివరకు కార్పొరేట్ సంస్థలకు 10 లక్షల కోట్లు రుణమాఫీ చేసిందని స్వామినాథన్ కమిటీ సిఫారసుల ఆధారంగా సి2ం50% ఫార్ములాను ఉపయోగించి కేంద్ర ప్రభుత్వం రైతులకు కనీస మద్దతు ధరల గ్యారెంటీ చట్టం తెస్తామని హామీ ఇచ్చి అమలు చేయకపోవడం చాలా దారుణం అన్నారు. ఆల్ ఇండియా కిసాన్ సభ అధ్యక్షులు రావుల వెంకయ్య మాట్లాడుతూ ఢిల్లీ రైతుల ఉద్యమంలో అమరులైన 750 మంది రైతుల కుటుంబాలన్నిటికీ పరిహారం ఇవ్వాలని రైతులపై పెట్టిన 80 వేల కేసులు ఉపసంహరించాలని, సింఘు బోర్డర్లో రైతు ఉద్యమానికి గుర్తుగా స్మారక చిహ్నం ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

హొఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కె.వి.వి ప్రసాద్ మాట్లాడుతూ విద్యుత్ సవరణ బిల్లు ఉపసంహరించాలని కేరళ రాష్ట్రంలో అమలు చేసిన విధముగా రైతులకు సంపూర్ణ రుణ విముక్తి కలుగజేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ పునర్విభజన చట్టం 2014 ప్రకారం గతంలో రాష్ట్ర ప్రభుత్వం 2018, 2019,2020లో నిర్ణయం తీసుకున్న మేరకు కృష్ణానది యాజమాన్యం బోర్డు (కె.ఆర్.ఎమ్ బి) కార్యాలయాన్ని కృష్ణా బేసిన్ విజయవాడలోనే ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు సంఘం నాయకులు ఎలినేని కేశవరావు మాట్లాడుతూ సమగ్ర భూ సర్వేలో పేద యెత్తున జరిగిన తప్పులను సరిచేసిన తర్వాతే రైతులకు పస్ పుస్తకాలు ఇవ్వాలని, రైతులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ద్రోహం చేసిన వైనం పైన ఈనెల 26న విజయవాడ మరియు అన్ని జిల్లా కేంద్రాల్లో జరిగే ట్రాక్టర్ల ర్యాలీలను రాజకీయ పార్టీలకు అతీతంగా రైతులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షులు చుండూరు రంగారావు, నల్లమడ రైతు సంఘం అధ్యక్షులు డాక్టర్ కొల్లా రాజామోహన్,రైతు సంఘం కార్యదర్శి పఠాపంచల జమలయ్య,రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు సింహాద్రి ఝాన్సీ, ఏ.ఐ.కే.ఎం.ఎస్ రాష్ట్ర కార్యదర్శి డి.హరినాథ్,రైతు సంఘాల సమన్వయ సమితి నాయకులు మరీదు ప్రసాద్ బాబు, ఐ. ప్రభాకర్ రెడ్డి, మర్రెడ్డి వెంకటరెడ్డి, కె.ప్రభాకర్ రెడ్డి,మేకల ప్రసాద్, ఏం.ఎల్లమందారావు, పి.వీ ఆంజనేయులు ఎం.గిరీష్ తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితోనే గ్రామాభివృద్ధి సాధ్యం: సర్పంచ్ దుట్టా మణి...




**(వి న్యూస్, కైకలూరు) :** స్థానిక మండల పరిధిలోని పల్లెవాడ గ్రామపంచాయతీ నందు, బుధవారం గ్రామ సచివాలయ ప్రాంగణం నందు, సర్పంచ్ దుట్టా మణి అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి ఒక్కరి సమిష్టి కృషితోనే గ్రామ అభివృద్ధి సాధ్యమని గ్రామస్తులకు తెలియజేయడం జరిగింది. గ్రామంలో సమస్యలను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేయడం జరిగింది. గ్రామంలోని ఆక్వా రైతులందరికీ మేలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఆక్వా రైతులకు ఆక్వా జోన్ సర్వే పై ఎటువంటి సందేహాలు ఉన్నా, గ్రామ సచివాలయంలో సంప్రదించి, నివృత్తి చేసుకోవాలని సూచించారు. ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరికి చేరేలా వాలంటీర్లు, నిర్దిష్టమైన ప్రణాళికతో ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైస్ సర్పంచ్ తోట జగన్మోహన్ రా వు, స్థానిక పిఎసిఎస్ అధ్యక్షులు గంగుల అశోక్, పంచాయతీ కార్యదర్శి జంపాన కుమారస్వామి మరియు ఆక్వా రైతులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# బైక్ రైడింగ్ ను అడ్డుకున్న పోలీసులు



**(విన్యూస్. పిడుగురాళ్ల):** పిడుగురాళ్ల పట్టణంలో యువకులు తలపెట్టిన బైక్ రైడింగ్ ను పోలీసులు అడ్డుకున్నారు. పట్టణంలోనే బైపాస్ రోడ్డు లో బుధవారం యువకులు బైక్ రైడింగ్ పోటీలకు సిద్ధమయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని రైడింగ్ కు సిద్ధమైన బైక్ లను స్వాధీనం చేసుకుని మే నెల హరిద్వారా పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ ఘటనపై పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# భైరవకోనని దర్శించుకున్న ప్రకాశం యస్.పి మలిక గార్గ్, బాపట్ల యస్.పి వకుల్ జిందాల్



**(వి న్యూస్ మార్కాపురం):** హొసి.ఎస్.పురం మండలం, అంబవరం కొత్తపల్లి గ్రామము, భైరవకోన లో వేంచేసియున్న శ్రీ భైరవేశ్వర స్వామి వారి దేవస్థానమునకు ప్రకాశం జిల్లా యస్.పి మలిక గార్గ్, బాపట్ల యస్.పి వకుల్ జిందాల్ శ్రీ స్వామి వారిని, శ్రీ త్రిముఖ దుర్గాంబ అమ్మవారిని దర్శించుకొనీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ కార్యనిర్వహణాధికారి నర్రా నారాయణ రెడ్డి, ఆలయ చైర్మెన్ సిద్దు రమణా రెడ్డి పూర్ణ కుంభంతో స్వాగతం పలికి శ్రీ స్వామి వారి శేష వస్త్రములతో సత్కరించి ఆశ్వీదరచనం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వి. నారాయణ స్వామి రెడ్డి, కనిగిరి సి.ఐ బి. పాప రావు, పామూరు సి.ఐ కె శ్రీనివాస రావు, సి.ఎస్.పురం మండలం యస్. ఐ పి.అనిల్ కూమార్, హెచ్చు.యం.పాడు యస్. ఐ జి.కృష్ణ పావని , దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

# డి ఎల్ పి ఓ కార్యాలయాన్ని ఏర్పాటు చేయకుండానే రద్దు చేశారు

## - జంపాన శ్రీనివాస్ గౌడ్



**(వి న్యూస్ విజయవాడ):** కృష్ణాజిల్లా నూతన రెవెన్యూ డివిజన్ కేంద్రమైన ఉయ్యూరులో సెప్టెంబర్ లో డి ఎల్ పి ఓ కార్యాలయాన్ని ఏర్పాటుచేసిన కృష్ణాజిల్లా నూతన రెవిన్యూ కార్యాలయం ఏర్పాటు చేయకుండానే రద్దు చేశారు అని సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాస్ గౌడ్ ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా విచారణకై స్పందనలో కృష్ణాజిల్లా కలెక్టర్ రంజిత్ భాషా కు వినతి పత్రం సమర్పించడం జరిగింది అని తెలియజేశారు. కృష్ణాజిల్లా నూతన రెవెన్యూ డివిజన్ ఉయ్యూరులోకృష్ణా జిల్లా కలెక్టర్ ఉత్తర్వులుజారీ చేశారని, ఫ్రాగ్స ఆర్ వో సి నెంబర్ 165/ 2022 పి టి ఎస్. 1. సెప్టెంబర్ 8 2022 తేదీన ఏర్పాటు కు ఉత్తర్వులుజారీ చేశారని, ఫ్రాగ్స పి టి ఎస్., 1, నెంబర్ 165 /2022..తేదీ డిసెంబర్ 28.-2022 ప్రకారండివిజనల్ పంచాయతీ కార్యాలయాన్ని రద్దు చేయడం జరిగిందని, సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాస్ గౌడ్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

# గ్రామ / వార్డు సచివాలయ సిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలందించండి...

## జాయింట్ కలెక్టర్ ఎస్ నూపూర్ అజయ్.



**(వి న్యూస్ విజయవాడ):** గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది సమర్థవంతంగా పనిచేస్తూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని జాయింట్ కలెక్టర్ ఎస్ నూపూర్ అజయ్ అన్నారు. నగరపాలక సంస్థ పరిధిలోని సింగ్ నగర్ స్టేడియంలోని వార్డు సచివాలయాన్ని బుధవారం జాయింట్ కలెక్టర్ ఎస్ నూపూర్ అజయ్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వార్డు సచివాలయాల పరిధిలో ప్రజలనుండి అందిన ఫిర్యాదులను సంబంధిత అధికారులకు తెలియపరిచి ఆయా సమస్యలను పరిష్కరించడంతోపాటు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సకాలంలో లబ్దిదారులకు అంధించే విధంగా సిబ్బంది మెరుగైన సేవలందించాలన్నారు. సచివాలయ పరిధిలోని గృహనిర్మాణపథకం, ఓటిఎస్, పెన్షన్, నిత్యావసర వస్తుల సరఫరా, పారిశుధ్య కార్యక్రమాలపై సిబ్బంది దృష్టి పెట్టాలన్నారు. తడి,పొడి చెత్తను వేరువేరుగా పారిశుద్ధ్య కార్మికులకు అందించే విధంగా ప్రజలను చైతన్యవంతులుగా చేయాలన్నారు. సచివాలయానికి వచ్చే సమస్యలు మరల తిరిగి రాకుండా సంబంధిత అధికారులతో శాశ్వత పరిష్కార దిశగా కృషి చేయాలన్నారు. సచివాలయంలో సిబ్బంది హాజరు పట్టిక, ఉద్యోగుల మూమ్మెంట్ రిజిస్టర్, సంక్షేమ పథకాల క్యాలెండర్, ఎస్ఎల్ఎ గడువులోగా ప్రజా సమస్యల పరిష్కార చర్యల నివేదిక, ప్రభుత్వ పథకాల పోస్టర్లు తదితర వాటిని జాయింట్ కలెక్టర్ నూపూర్ అజయ్ పరిశీలించారు. సచివాలయ ఉద్యోగులు బయోమెట్రిక్ అటెండెన్స్ ప్రతి రోజూ తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు. సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరించి ప్రజల మన్నలను పొందాలన్నారు. ఇప్పటివరకు సచివాలయాలనికి వచ్చిన సర్వీసులు, పరిష్కరించిన వాటి వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వార్డు పరిధిలో లబ్దిదారుల జాబితాను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. సచివాలయాలకు సమస్యల పరిష్కారానికి వచ్చే ప్రజలతో సిబ్బంది స్నేహపూర్వకంగా వ్యవహరించాలని జాయింట్ కలెక్టర్ నూపూర్ అజయ్ అన్నారు. ఆకస్మిక తనిఖీలోహొ తహశిల్దార్ దుర్గాప్రసాద్ ఉన్నారు.

# బాలకృష్ణ నటించిన 107వ చిత్రం విజయం సాధించాలి :

## బాలకృష్ణ అభిమానులు



**(వి న్యూస్ పిడుగురాళ్ల):** పిడుగురాళ్ల పట్టణంలోని నేడు ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతున్న నందమూరి బాలకృష్ణ నటించిన 107వ చిత్రం వీర సింహారెడ్డి అఖండ విజయం సాధించాలని కోరుకుంటూ పిడుగురాళ్ల పట్టణంలోని జయలక్ష్మి థియేటర్ నందు రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు దియ్యా రామకృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో 107 కొబ్బరికాయలు కొట్టారు, అలాగే ఈ సంక్రాంతికి రిలీజ్ అవుతున్న మెగాస్టార్ చిరంజీవి నటించిన భారీ చిత్రం వాల్తేరు వీరయ్య కూడా విజయవంతం కావాలని సోషల్ మీడియాలో వస్తున్న ఎలాంటి ప్రచారాలు ఈ రెండు చిత్రాల అభిమానులు నమ్మకుండా అందరూ కలిసిమెలిసి విజయవంతం చేసుకోవాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నందమూరి అభిమానులు భారీగా పాల్గొన్నారు.

# ఏపీ రెసిడెన్సియల్ మైనార్టీ బాలికల వసతి గృహా నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించిన జాయింట్ కలెక్టర్



**(వి న్యూస్ విజయవాడ):** జిల్లాలో ఏపీ రెసిడెన్సియల్ మైనార్టీ బాలికల వసతి గృహా నిర్మాణానికి నున్న గ్రామంలో ప్రతిపాదించిన స్థలాన్ని బుధవారం జాయింట్ కలెక్టర్ నూపుర్ అజయ్ స్థానిక రెవిన్యూ అధికారులతో కలిసి పరిశీలించారు. నున్న టీచర్స్ కాలనీ సమీపంలోని ఆర్ . ఎస్ నంబర్ 370/1, 70/3 లో మూడున్నర ఎకరాలు స్థలాన్ని కేటాయించాలని జిల్లా కాళోక్టర్ ఎస్ ఢిల్లీ రావు ఆదేశాలు జారీ చేసారు . రెండు దశాబ్దాల క్రితం 2003వ సంవత్సరంలో మైనార్టీ బాలికల కోసం విజయవాడ లో పాఠశాలను ఏర్పాటు చేశారు . అప్పట్లో విద్యాధరపురం లోని ఆర్ టి సి శిక్షణ కేంద్రంలో తాత్కాలికంగా చేయగా ప్రస్తుతం ఐరన్ యాడ్ అద్దె భవనం లో పాటలసాను నిర్వహిస్తున్నారు . పాఠశాలలో సుమారు 400 మంది విద్యార్థులు విద్యాబ్యాసం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మైనార్టీ బాలికల పాఠశాల వసతి గృహాలకు శాశ్వత ప్రాతిపదికన భావన నిర్మాణం చేపట్టేందుకు స్థలం కేటాయించాలని ఏపీ రెసిడెన్సియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు కు ప్రతిపాదనలు పంపారు. దీనిపై స్పందించిన కలెక్టర్ విజయవాడ రురల్ మండలం నున్న లో గల ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమి నందు మూడున్నర ఎకరాలు మైనార్టీ బాలికల పాఠశాల వసతి గృహానికి కేటాయించేందుకు స్థలాన్ని పరిశీలించాలని జాయింట్ కలెక్టర్ కు సూచించారు. స్థలాన్ని పరిశీలించిన జాయింట్ కలెక్టర్ పాఠశాల హాస్టల్ నిర్మాణానికి ప్రతిపాదించిన భూమి అనువుగా ఉంటుందని ఇందుకు సంబంధించిన నివేదికలను సమర్పించేందుకు చర్యలు తీసుకుంటుంటామని జాయింట్ కలెక్టర్ నూపుర్ అజయ్ తెలిపారు. పరిశీలనలో జాయింట్ కలెక్టర్ వెంట రురల్ తాశీల్దార్ శ్రీనివాస్ నాయక్, రెవిన్యూ ఇన్స్ పెక్టర్ రామ్ సింగ్, వి ఆర్ ఓ లు టి. శంకర్, డి. శ్రీనివాస్, చాంద్, సర్వేయర్ ఎ. రమేష్ తదితరులు ఉన్నారు .

Owned by EDITOR and Publisher: PREM NATH THOKALA, 26/152, Buttaipet, Machilipatnam, Krishna Dist.,Printed at Sri Lakshmi Ofset Printer binders, D.no : 32-26-126/13, opp BSNL Bhavan, Chuttagunta, Vijayawada-4. ph:08672 227347.,cell 9848667347 - RNI NO: APTEL/2015/65279